www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 2 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక :66 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## దేశీయంగా నియామకాలు ప్రారంభించిన స్టార్‌లింక్

ప్రపంచ బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ త్వరలో దేశీయంగా కార్యకలాపాలు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు పొందిన కంపెనీ, తాజాగా మొదటి దశ నియామకాలను ప్రారంభించింది. ఇది దేశ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో కంపెనీ ప్రవేశానికి ఒక ప్రధాన అడుగు కానుంది. త్వరలో కమర్షియల్‌గా సేవలు ప్రారంభించేందుకు సిద్ధమవుతూ, బెంగళూరు కేంద్రంగా పనిచేయడానికి ఈ నియామకాలను చేపట్టింది. తొలుత తక్కువ లేటెన్సీ ఉన్న బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని స్టార్‌లింక్ భావిస్తోంది. అందులో భాగంగా ఫైనాన్స్, అకౌంటింగ్ ఉద్యోగాలపై దృష్టి సారించింది.




## నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి.. 160 సీట్లు గెలుస్తాం

- ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయన్న అమిత్ షా
- గత 20 ఏళ్లలో బీహార్‌లో పురోగతికి పునాది వేశామన్న కేంద్రమంత్రి
- నితీశ్ పాలనలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయన్న అమిత్ షా

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు

- చెల్లికి వాటా ఇవ్వాల్సి వస్తుందని గెంటేశారు...
- కవిత కన్నీరు పెట్టుకున్నారు: జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి
- చెల్లిని ఇంట్లో నుంచి పంపిన వ్యక్తి మాగంటి సునీతను చూస్తారా అని ప్రశ్న
- కేటీఆర్ తన చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ వేల కోట్ల రూపాయల అక్రమాస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని కవితపై కుట్ర చేశారు
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి




హైదరాబాద్

చెల్లికి ఆస్తి ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇంట్లో నుంచి గెంటేశారని, అందుకు కవిత కన్నీటి పర్యంతమయ్యారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సొంత చెల్లిని ఇంట్లోంచి పంపిన వ్యక్తి మాగంటి సునీతను బాగా చూసుకుంటారని ఎలా నమ్ముతామని ఆయన ప్రశ్నించారు. ముందుగా కేటీఆర్ తన చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. బోరబండలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. చెల్లికి అన్నం పెట్టని వ్యక్తి చిన్నమ్మ బిడ్డకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వేల కోట్ల రూపాయల అక్రమాస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని కవితపై కుట్ర చేశారని ఆరోపించారు. తండ్రిని అడ్డం పెట్టుకుని వేల కోట్ల - మిగతా3లో



## సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌తో ఫేక్ బంధం.. భాజపాతో పేగు బంధం

- సీఎం చేస్తున్న రాజకీయ బెదిరింపులకు తెలంగాణ ప్రజలు తలవంచరు
- ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి ఇష్టారీతిన మాట్లాడుతున్నారు
- గత ఎన్నికల కంటే రెట్టింపు మెజార్టీ రాబోతోంది
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.కోట్ల విలువైన భూమిని కాపాడటంలో దివంగత మాగంటి గోపీనాథ్ కృషి మరువలేనిది

హైదరాబాద్

సంక్షేమ పథకాలు రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తే... ఇదే జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్‌లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి రోడ్ షో నిర్వహించారు. శ్రీరాంనగర్ బస్ స్టాప్ కూడలిలో ప్రసంగించి కేటీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. సీఎం చేస్తున్న - మిగతా3లో



## రూ.10 వేలు ఇస్తే తీసుకోండి... ఓటు మాత్రం జాగ్రత్తగా వేయండి

- బీహార్ మహిళలకు ప్రియాంక గాంధీ పిలుపు
- ఎన్నికల్లో ఓట్లను కొనేందుకు రూ.10,000 పంచుతున్నారన్న ప్రియాంక
- డబ్బులు తీసుకున్నా మీ ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు పిలుపు
- బీజేపీది డబుల్ ఇంజిన్ కాదు.. ఢిల్లీ నుంచి నడిచే సింగిల్ ఇంజిన్ అని విమర్శ
- నిరుద్యోగం, వలసలపై మోదీ, నితీశ్ సర్కార్ల వైఫల్యం

# మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ



- ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే సీఎం వ్యాఖ్యల వక్రీకరణ
- ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగలేదు... ఆగదు కూడా
- ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ డైవర్షన్ డ్రామా
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజార్టీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పని చేస్తుంటే... బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం మాపై తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలోని శాలివాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ స్వార్ధ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఇప్పుడు కొత్త డైవర్షన్ డ్రామాకు తెరదీశారని - మిగతా3లో

# ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా?

హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి దేశాన్నే అవమానపరిచేలా మాట్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తీవ్రంగా విమర్శించారు. 'ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనికుల వీరోచిత పోరాటాన్ని మరచిపోయారా? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా? సైనికులను అవమానించడం ఎక్కడి సంస్కారం?' అని నిలదీశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ డైరెక్షన్‌లో సీఎం రేవంత్, రేవంతుద్దీన్‌గా మారిపోయారని మండిపడ్డారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై - మిగతా2లో



# రేపటి నుంచి ప్రైవేటు కాలేజీలు బంద్



- ఆదివారంలోగా ఫీజు బకాయిలు ఇవ్వకుంటే బంద్ తప్పదు
- తెలంగాణ ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య హెచ్చరిక

హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం ఎటూ తేల్చకపోవటంతో తెలంగాణ ప్రైటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (ఎఫ్ఏటీహెచ్ఐ) ఆందోళనకు సిద్ధమైంది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రైవేటు కళాశాలలను నిరవధికంగా బంద్ చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఫతి చైర్మన్ ఎం రమేశ్‌బాబు శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వం - మిగతా2లో

# నిర్మాణ రంగంపై 'బిహారీ' దెబ్బ



- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సొంతూళ్లకు పయనం
- రాష్ట్రంలో 8%-%10 లక్షల మంది బిహారీ శ్రామికులు ఉంటారని అంచనా
- వలస ఓటర్ల కోసం ప్రయాణ ఏర్పాట్లు చేస్తున్న అక్కడి రాజకీయ పార్టీలు

హైదరాబాద్

బిహార్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర రాజధానిలో నిర్మాణ రంగ పనులు నెమ్మదిస్తున్నాయి. ఈ నెల 6, 11 తేదీల్లో రెండు దశల్లో బిహార్ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అక్కడి రాజకీయ పార్టీలు వలస ఓటర్ల తరలింపుపై దృష్టి సారించాయి. వారిని సొంత ప్రాంతాలకు రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. పలు ప్రధాన పార్టీలు వలస ఓటర్లను రప్పించేందుకు రైలు, బస్ టికెట్లు, భోజన ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. వలస ఓటర్లకు సెలవు ఇవ్వాలిందిగా ఆయా వలస కార్మికులు పనిచేసే కర్మాగారాల యాజమాన్యాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. దీంతో సొంతూళ్ల పయనమైన వలసదారులతో రైళ్లు, ప్రత్యేక బస్సులు కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికే గత నెలాఖరులో దీపావళి, ఛట్ పూజ కోసం సొంతూళ్లకు - మిగతా2లో

# ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా?

-మొదటిపేజీ తరువాయి

చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. తాము ఇంటింటి ప్రచారం కోసం చేపట్టిన కార్పెట్ బాంబింగ్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు రాంచందర్‌రావు తెలిపారు. ప్రజల మద్దతుతో ఏ బాంబింగ్ అయినా చేస్తామని హెచ్చరించారు. ప్రజలే కాంగ్రెస్ పాలిట అణుబాంబులుగా మారడం ఖాయమన్నారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు అందబోవంటూ సీఎం రేవంత్, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కారణంగా తమ ప్రాంతం మరో పాతబస్తీ అవుతుందేమోనని జూబ్లీహిల్స్ సెగ్మెంటులో స్థానికులు ఆందోళన చెందుతున్నారని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. 111 జీవోతో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన రేవంత్, ఇప్పుడు ఆ భూములను ఎందుకు వెనక్కి తీసుకోవడం లేదని ఎంపీ రఘునందన్‌రావు నిలదీశారు. కాంగ్రెసకు ఎంఐఎం తోకపార్టీ అని బీజేపీ శాసన సభాపక్ష ఉపనేత పాయల్ శంకర్ విమర్శించారు.

**అభయ హస్తం కాదు... భస్మాసుర హస్తం**

'కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు, 13 ముఖ్య వాగ్దానాలు ప్రకటించింది. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పింది. కానీ దాదాపు 1000 రోజులు గడుస్తున్నా, ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. పేదలపై కాంగ్రెస్ పెట్టిన ఈ హస్తం అభయ హస్తం కాదు... భస్మాసుర హస్తం' అని బీజేపీ తన చార్జిషీట్‌లో తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ మేనిఫెస్టో.. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు అని ఆరోపించింది.

**సీఎం రేవంత్‌పై ఈసీకి బీజేపీ ఫిర్యాదు**

సీఎం రేవంత్‌రెడ్డి సైనికుల పోరాటాన్ని అవమానపరిచారని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ ఎన్నికల సంఘానికి బీజేపీఫిర్యాదు చేసింది. సీఎం ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆరోపించింది. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఉప నేత పాయల్ శంకర్‌తో పాటు పార్టీ నాయకుల బృందం శనివారం ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేసింది.

## నిర్మాణ రంగంపై 'బిహారీ' దెబ్బ

-మొదటిపేజీ తరువాయి

వెళ్లిన కొందరు బిహారీలు ఇక ఎన్నికల తర్వాతే తిరిగి పనికి వస్తారని ఓ నిర్మాణదారుడు తెలిపారు. ఇప్పటికే కార్మికుల కొరతను ఎదుర్కొంటున్న తెలంగాణలో బిహార్ ఎన్నికల రూపంలో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. బిహార్ ప్రభుత్వ గణాంకాల ప్రకారం సుమారు 45.78 లక్షల మంది బీహారీలు వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 25%–%30 లక్షల మంది వలస కార్మికులు ఉండగా.. ఇందులో బిహార్ నుంచే సుమారు 8%–%10 లక్షల మంది ఉంటారని అంచనా. ఇందులో 80 శాతం బ్లూ కాలర్ వర్కర్లు కాగా.. మిగిలిన వారు వైట్ కాలర్ ప్రొఫెషనల్స్, విద్యార్థులు ఉంటారు. బిహారీలు ఎక్కువగా గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో వలస వచ్చి స్థానికంగా ఉపాధి పొందుతున్నారు. హైదరాబాద్‌లో ఎక్కువగా బోరబండ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట, సికింద్రాబాద్‌లో నివసిస్తున్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణ రంగానికి వచ్చే ఐదేళ్లలో 4.5 కోట్ల మంది నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి అవసరం ఉంటుందని అంచనా. ప్రస్తుతం మన రాష్ట్రంలో వేర్వేరు రాష్ట్రాల నుంచి సుమారు 18 లక్షల మంది వలస కార్మికులు ఇక్కడకు వచ్చి నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారని భారత స్థిరాస్తి డెవలపర్ల సమాఖ్య (క్రెడాయ్) తెలంగాణ అధ్యయనం వెల్లడించింది.

# క్రియేటివిటీ హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్ కేవలం ఐటీ రాజధానిగా మాత్రమే కాదు, భారతదేశపు క్రియేటివిటీ హబ్‌గానూ తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (టీవీఏజీఏ) సంయుక్తాధ్వర్యంలో హైటెక్ సిటీలోని హెచ్ఐసీసీ లో రెండ్రోజుల పాటు 'ఇండియాజాయ్ 2025' పేరిట నిర్వహించనున్న ఇండియాస్ ప్రీమియర్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ కాంగ్రెగేషన్ ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సాంకేతికత, సృజనాత్మకత కలిసే చోటుగా హైదరాబాద్ పిక్సెల్, కవిత్వం, అవకాశాల నగరంగా ప్రపంచానికి మార్గ నిర్దేశం చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్రియేటివ్ రంగానికి చేయుతనిచ్చేలా క్రియేటివ్ ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ, మహిళా క్రియేటర్ల కోసం ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌ను ప్రభుత్వంతో కలిసి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సంబంధిత దిగ్గజ సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ గేమింగ్ పరిశ్రమ విలువ 20 శాతం సీఏజీఆర్ తో 2028 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. భారతదేశ మొత్తం వీఎఫ్ఎక్స్ అవుట్‌పుట్‌లో మన వాటా సుమారు 25 శాతం ఉండటం మనకు గర్వకారణమన్నారు. హైదరాబాద్ ఓటీటీ కంటెంట్ ప్రొడక్షన్ లో 35 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఇక్కడి ఎకో సిస్టంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇమేజ్ టవర్, ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ సిటీ తదితరాల అందుబాటులోకి వస్తే ఈ ఎకో సిస్టం మరింత పటిష్టం అవుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో



కూడిన ఇమేజ్ టవర్ను వచ్చే ఏడాదిలో అందుబాటులోకి తెస్తామన్నారు. క్రియేటివిటీలో సానుభూతి, వైవిధ్యం, సస్టైనబులిటీ, భారతీయ గుర్తింపు ప్రతిబింబించేలా చొరవ తీసుకోవాలని యువ క్రియేటర్స్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నియంత్రించేదిగా కాకుండా "కో క్రియేటర్"గా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, యువ కథానాయకుడు తేజ సజ్జా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, టీవీఏజీఏ ప్రెసిడెంట్ రాజీవ్ చిలక, కార్యదర్శి మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని సింగరేణి అంబులెన్స్‌లు

**అదిలాబాద్ :** పుడమి తల్లి ఒడిలో పని చేస్తూ నల్లబంగారాన్ని వెలికి తీసే కార్మికుల ఆరోగ్యంపై స్థానిక సింగరేణి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అంటూ నినా దాలను ప్రచారం చేసుకున్నప్పటికీ అవి ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. నిరంతరం శ్రమిస్తూ సింగరేణికి సిరులు కురిపిస్తున్న కార్మికుల ఆరోగ్యం సంక్షేమం ఏరియా అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నా రు. కార్మికుల ఆరోగ్య భద్రతపై వివక్ష ప్రదర్శిస్తున్నారు. ఏరియా ఆసుపత్రిలో అంబులె న్స్ నిర్వహణలో అత్యంత నిర్లక్ష్యం వహిస్తూ, కార్మికుల ఆరోగ్యాలపై అలసత్వం వహిస్తున్నా రు. ఏరియా ఆసుపత్రిలో మార్చురీ అంబులెన్స్ వాహన సేవలు కార్మికుల్లో తీవ్ర ఆం దోళన కలిగిస్తున్నాయి. కార్మికుల ఆరోగ్యం కోసం లక్షలలో టెండర్ ద్వారా పొందిన మార్చురీ అంబులెన్స్ కాంట్రాక్టర్ కార్మికులకు సేవలనుఅందించడంలో విఫలం చెందారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. కార్మిక కుటుంబాలకు ఆరోగ్యల కోసం వినియోగించాల్సిన అంబులెన్స్నునిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నారు. వాహన ఫిట్నెస్ సమయంలో విటిసి ఓ పామ్ దరఖాస్తు లో తెలిపిన డ్రైవర్ లతో కాకుండా అ నుభవం లేని డ్రైవర్లతో వాహనాన్ని నడిపిస్తున్నారనే చర్చ సాగుతుంది. నిబంధనల మేరకు ముగ్గురు డ్రైవర్లు ఉండాల్సిన చోట ఇద్దరి తోనే విధులను నిర్వహిస్తు మమ అని పిస్తున్నారు. ఇదే అంబులెన్స్ కు ఫిట్నెస్ సమయంలో ఆటో వర్క్ షాప్ లో కూడా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఓ అధికారి ఆదేశాలతో అడ్డగోలుగా అనుమతుల ను మంజూరు చేశారనే విమర్శ లు వినిపిస్తున్నాయి.ఏరియా ఆసుపత్రిలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం అంబులెన్స్ వాహనాలను ప్రతి మూడేళ్లకు ఒకసారి మార్చి టెండర్లు పిలిచి నూతన వాహనాలను ఏర్పాటు చేస్తారు. కానీ మార్చురీ అంబులెన్స్ టెండర్ మే నెలలో వర్క్ ఆర్డర్ ఇవ్వగా నాటి నుండి నేటి వరకు సంస్థ నిబంధనలను పట్టించుకోకుం డానే ఓ అధికారి అండదండలతో నెలవారి బిల్లులను డ్రా చేస్తున్నట్లు తెలుస్తుంది. గత కొన్ని నెలల క్రితం అంబులెన్స్ పర్యవేక్షణను




తనిఖీ చేసిన ఆస్పత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. నెలవారి బిల్లులు చెల్లిస్తు న్నా మని, మార్చురీ వాహనంగానే కాకుండా అత్యవసర సమయంతో వినియోగించేందు కు మల్టీ పర్పస్ గా ఉండాలని, ఆక్సిజన్ సిలిండర్, స్ట్రక్చర్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని 2025 ఆగస్టు 1న కాంట్రాక్టర్ ను లేఖ ద్వారా ఆదేశించారు. కానీ ఆ వాహన యజమాని ఏమాత్రం ఈ సూచనలను పట్టించుకోకుండాసౌకర్యాల ఏర్పాటు లేకుం డా పాత పద్ధతిలో నెట్టుకొస్తున్నారు.కార్మికుల ఆరోగ్యం కోసం సంస్థ ఏర్పాటు చేసిన అంబులెన్స్ వాహన సేవలు కార్మి కులకు అందడం లేదనే ఆరోపణలుఉన్నాయి. ఈ వాహనాన్ని రోజువారీగా అధికా రుల పనులకు తిప్పుతూ,స్టేషనరీ, మందుల తరలింపుకు వినియోగిస్తు న్నారు. రోజువారి సేవకు కిలోమీటర్ల మేర రీడింగ్ ను చూపుతూ లక్షల్లో బిల్లులు పొందేందుకు ఓ అధికారి సహకరిస్తున్నట్లు ఉద్యోగులు, కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ఆరోగ్య భద్రత పై మాత్రం ఆ ఏరియా అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సింగరేణి సీ అండ్ అండ్ ఎండి,అధికారులు స్పందించి ఏరియా ఆసుపత్రిలో అంబులెన్స్ వాహనాల నిర్వహణపై దృష్టి కేంద్రీకరించి కార్మికుల ఆరోగ్య భద్రతకు అధికారులు చర్యలు చేపట్టాలని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

: కార్పొరేటర్ శ్రీకాంత్



**సామాన్యుడి అస్త్రం, మియాపూర్:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ పౌండేషన్, మాక్సిమస్ లైన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో క్యాన్సర్ కు సంబందించిన నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ వంటి వివిధ రకాల క్యాన్సర్‌ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేశారు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రేస్ క్యాన్సర్ పౌండేషన్, మాక్సిమస్ లైన్స్ క్లబ్ వారి సామాజిక సేవలను కొనియాడారు. వైద్యులు నిర్వాహకుల నిస్వార్ధ సేవను ప్రశంసించారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని అన్నారు .అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిర నిర్వాహకులు లక్ష్మీ కుమారి, స్రవంతి, మయూరి నగర్ అసోసియేషన్ సభ్యులు కే వెంకటరామరాజు, కిషోర్, హరికృష్ణ, ప్రవీణ్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, నాగరాజు, రమణారెడ్డి, కృష్ణ కుమార్, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలా పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

: కొమిరిశెట్టి సాయిబాబా

బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయి ౨ షేక్‌పేట్, గచ్చిబౌలి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'ఆరు గ్యారెంటీలు' పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో



భాగంగా శనివారం షేక్‌పేట్ డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, స్థానిక నాయకులు ఆయనతో కలిసి ప్రజల్లో మాగంటి సునీతా గోపీనాథ్‌కు ఓటు వేయాలని కోరారు.

"కేసీఆర్ పాలనలో అందరికీ సుఖం ౨ కాంగ్రెస్ వచ్చి కష్టాలు తెచ్చింది"

సాయిబాబా మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు పథకాలు చేరాయి. రైతుకు రైథుబంధు, వృద్ధులకు అసరా, గృహిణులకు పింఛన్, కూలీలకు పనులు ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలపై భారాలు పెరిగాయి. వసూలు పేరుతో విద్యుత్ బిల్లులు కడుతున్నారు. చిన్న వ్యాపారులకూ, షాపుదారులకూ ఉచిత కరెంట్ నిలిపివేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలతో మోసం వాగ్దానాలు గాలిలో కలిసిపోయాయి సాయిబాబా కాంగ్రెస్ హామీలను తీవ్రంగా విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500కే అందిస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలులో లేదు. ప్రజల నమ్మకాన్ని సొంత ప్రయోజనాలకు వాడుకున్నారు. ఇప్పుడే జాగ్రత్త పడకపోతే తెలంగాణ మళ్లీ వెనక్కి వెళ్తుంది" అని ఆయన హెచ్చరించారు. ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌కు మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో స్థానిక మహిళలు, యువత, వృద్ధులు చురుకుగా పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి గృహాన్ని సందర్శించి పార్టీ పత్రికలు, ప్రచార సామాగ్రిని అందజేశారు.

సాయిబాబా మాట్లాడుతూ ఈ ఎన్నిక కేవలం ఒక ఉప ఎన్నిక కాదు, ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే ఎన్నిక. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి. కేసీఆర్ నాయకత్వమే అభివృద్ధికి హామీ" అని పిలుపునిచ్చారు.

## మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ

-మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తమకు అనుకూలంగా వక్రీకరించుకొని మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ఏ ఒక్క ప్రధాన సంక్షేమ పథకాన్ని రద్దు చేయలేదని, ఆపలేదన్నారు. అలాంటి ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి యుద్ధం చేసి గెలిచిన చక్రవర్తిలా ఫీల్ అవుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేను రాజు కాదు అని ప్రజల సొమ్ముకు ధర్మకర్త మాత్రమే అని ఇప్పటికే ఎన్నోసార్లు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ఈ విషయంలో మా చిత్తశుద్ధిని శంకించే అర్హత బీఆర్ఎస్ కు గానీ బీజేపీకి గానీ లేదన్నారు. ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని, జరగనివ్వమన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించే ముందు, పేదలకు పునరావాసం కల్పించాకే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అధికారుల అత్యుత్సాహాన్ని సహించమన్నారు. ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని కోరారు. ప్రతిపక్షాల జూటా మాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా ముందుకెళ్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన మాదిగ దండోరా, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, టి.ఎం.ఆర్.పి.ఎస్, ఉస్మానియా యూనివర్సిటీ టీజీఆర్ఎస్ఏ తదితర 9 దళిత సంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్, ఎమ్మెల్యేలు విజయ రామారావు, మక్కన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# మణుగూరు సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 09న మెగా జాబ్ మేళా

**సింగరేణి కార్మిక పిల్లలు ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కి, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సింగరేణి సంస్థ అత్యంత బాధ్యతగా చేపట్టే సామాజిక కార్యక్రమాల్లో బాగంగా సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం దిశ నిర్దేశం, మణుగూరు ఏరియా రథసారధి జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ప్రత్యేక చొరవ నడుమ మణుగూరు ఏరియా సింగరేణి కార్మికుల పిల్లలు, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతి, యువకుల కోసం మణుగూరు ఏరియా నందు నవంబర్ 09న అతి పెద్ద మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుండడం సంతోషకరమైన అంశం అని ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఏరియా ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో సమీప గ్రామాల అభివృద్ధిని, ప్రజా సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్న ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ స్థానిక నిరుద్యోగ యువతి, యువకుల బంగారు భవిష్యత్తు కోసం జాబ్ మేళా నిర్వహణకు ప్రత్యేక దృష్టి సారించడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలిపారు. మణుగూరు సింగరేణి యాజమాన్యం వారు కల్పించే ఈ గొప్ప అవకాశాన్ని సింగరేణి కార్మిక నిరుద్యోగ పిల్లలతో పాటు ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. 7వ తరగతి మొదలు, పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, యంబిఏ, యంసిఏ, పీజీ పూర్తి చేసిన వారికి పేరుగాంచిన హైద్రాబాద్ కంపెనీలలో మంచి వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్, మరి ఇతర వృత్తి విద్యా కోర్సులు, మెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి కూడా జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. జాబ్ మేళాలో పాల్గొనే వారు ముందస్తుగా విద్యా అర్హతల సర్టిఫికెట్ లు అందుబాటులో ఉంచుకొని జాబ్ మేళాలో



పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం మణుగూరు సింగరేణి యాజమాన్యం వారు కల్పించే ఈ బృహత్తరమైన జాబ్ మేళా అద్భుత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) మరియు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామం నందు గల ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) మరియు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో స్వతహాగా మాట్లాడి వారి నైపున్యాన్ని పరీక్షించారు. కుశల ప్రశ్నలే కాకుండా సబ్జెక్ట్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి విద్యార్థులు చదువు బాగా ఉంది అని ఇంకా మెరుగుపరచాలని ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. స్టోర్ రూమ్ లో గోధుమ పిండి, ఇతర ప్యాకెట్లు తెరిచి ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజు వారీ దినచర్య గురించి ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించిన పినపాక శాసనసభ్యుడు పాయం




వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలి.

**సామాన్యుడు అస్త్రం వైరా :** భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ఏజెన్సీ ప్రాంతమైన జూలూరుపాడు మండలంలో 24 గ్రామపంచాయతీ సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగినటువంటి పనులు గురించి కనీసం గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వకుండా జూలూరుపాడు మండలం ఏపీఓ, ఈసీ, ఎంపీడీవో, టీఏ కలిసి ఆర్థిక కార్యకలాపాలకు అడ్డులేకుండా అనీ అన్నారు. నర్సరీ 2023-2024,2024-2025 సంవత్సరానికి నేమ్ బోర్డ్ సంబంధించి జూలూరుపాడు మండల ఏపీఓ సొంత తమ్ముడైన డాకి రత్నకుమార్ మరియు టీఏ గా పని చేస్తున్న కుటుంబ సభ్యుల పేర్ల మీద పేమెంట్లు చేయడం జరిగిందని ఇది అన్యాయమని అన్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్న జరిగినట్లు పేమెంట్లు చేయడం జరిగిందని, నర్సరీలలో మొక్కలకు స్టిక్ వేయకుండానే వేసినట్టు పేమెంట్ చేయడం జరిగింది. అంతేకాకుండా ఉపాధి గ్రామీణ హామీ పథకంలో టీ.ఏ గా పనిచేస్తున్న ఉద్యోగస్తులు వారి అకౌంట్లో లక్షలలో డబ్బులు మళ్లించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ అవినీతిపై విచారణ జరిపించాలని కలెక్టరకి దరఖాస్తు చేయగా అడిషనల్ డిఆర్డిఓ విచారణ జరిపారు. ఈ విషయంపై విచారణ జరిపిన రిపోర్టును తనకు అందజేయాలని ఈరోజు జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ని కలిసి అవినీతి అక్రమాలు జరిగిన దానిపై తనకు విచారణ రిపోర్టు ఇవ్వాలని కోరారు అలాగే సొంత ఎకౌంట్లో పేమెంట్లు మళ్లించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారిని విధులు నుంచి




తొలగించి ఆ యొక్క డబ్బులను ఆయా గ్రామ పంచాయతీల అకౌంట్లో వేసి గిరిజన ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు

# ఏన్కూర్ బురద రాఘవాపురం ఉన్నత పాఠశాలలో అల్పాహారం

**సామాన్యుడు అస్త్రం వైరా :** ది. 01/01/2025 నుండి పదవ తరగతి విద్యార్థులకు బురద రాఘవాపురం పాఠశాల లోఉదయం అల్పాహారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి. ప్రభాకర్ రెడ్డి, బి.ప్రవీణ్ కుమార్ ,పంచాయతీ సెక్రెటరీ కోటేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగిరెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈరోజు నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అయ్యేంతవరకు ఉదయం అల్పాహారం ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేయడమైనదని ప్రధానోపాద్యాయులు పి. నాగిరెడ్డి తెలిపారు. ఉదయం విద్యార్థులు ఏమి తినకుండా పదవ తరగతి ప్రత్యేక తరగతులకు 8 గంటల కల్లా వస్తున్నందున, వారు ఆకలితో ఉంటున్నారని భావించి ముందుగా ఉపాధ్యాయులు అందరూ కలిసి అనుకొని ప్రారంభించడం జరిగింది. ఇది ఉదయం అల్పాహారం అనేది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అయ్యేంతవరకు జరుపుతామని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉదయం తప్పక సకాలంలో పాఠశాలకు రావాలని, అల్పాహారాన్ని తీసుకొని చదువు ప్రారంభించాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉంటేనే శ్రద్ధగా చదవగలరని తెలియజేశారు. ఖమ్మం జిల్లాలోని మొట్టమొదటిసారిగా మన పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో అల్పాహారం ప్రారంభిస్తున్నామని అందుకు చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు హాజరైన గారు



మాట్లాడుతూ, జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఉపాధ్యాయుల సహకారంతో ఉదయం పూట అల్పాహారం అందించడం ఇదే ప్రథమం అని పాఠశాల సిబ్బందిని ప్రశంసించారు. విద్యార్థులందరూ కూడా టైం ప్రకారం ఉదయం వచ్చి అల్పాహారం తీసుకొని ప్రత్యేక తరగతిలో మంచిగా చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ,గ్రామ పంచాయతీ సెక్రెటరీలు విద్యార్థులకు మంచి కార్యక్రమం ప్రారంభించారని, విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , మధ్యాహ్నం భోజన సిబ్బంది పాల్గొన్నారు.

## వాగోడ్డు రామన్నపల్లెలో పవన్ కళ్యాణ్ అనూష వివాహం



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఈ రోజు వాగోడ్డు రామన్నపల్లె గ్రామానికి చెందిన ఇరువాల శ్రీనివాస్ కుమారుడు పవన్ కళ్యాణ్ అనూష గార్ల వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ పొనగంటి మల్లన్న, రామారావు పాల్గొని నూతన వధూవరులను, వారి మిత్రబృందంతో కలిసి ఆశీర్వదించారు

## జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న ఏన్కూర్ మండల నాయకులు

**జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**

**సామాన్యుడి అస్త్రం వైరా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా వెంగల్ రావు నగర్ డివిజన్ లో ప్రచారం నిర్వహించిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ , వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ సమావేశం ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. పార్టీ ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణు, వైరా నియోజకవర్గ ఏన్కూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా భూక్య ధర్మ భూక్య వినోద్ షేక్ బాజీ రచబంటి వీరభద్రం మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.ద



## అమీన్పూర్ అనుమతులతో మియాపూర్ లో నిర్మాణం

**- నకిలీ ఎల్ఆర్ఎస్‌తో ఐదంతస్తుల భవనం కట్టిన కేటుగాళ్లు**

**- 437 గజాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి దర్జాగా నిర్మాణం**

**- బాను కన్స్ట్రక్షన్ యజమాని ఎల్లారెడ్డి పై కేసు**



**సామాన్యుడి అస్త్రం, మియాపూర్ :** మియాపూర్‌లో ప్రభుత్వ భూమిపై దర్జాగా ఐదంతస్తుల భవనం కట్టిన కేటుగాళ్లపై హైడ్రా అధికారులు యాక్షన్ ప్రారంభించారు. శనివారం ఉదయం నుంచి భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నకిలీ పత్రాలతో భూమి ఆక్రమణ: అమీన్పూర్ మండల పరిధిలోని సర్వే నంబర్లు 337, 338 పక్కనే మియాపూర్ సర్వే నంబర్ 101లో ప్రభుత్వ భూమి ఉంది.ఆ భూమిని భాను కన్స్ట్రక్షన్స్ యజమానులు అక్రమంగా ఆక్రమించి 473 గజాలు తమ పేరుతో చూపించారు. దానిని 126, 126/ 126 పార్ట్ ప్లాట్లుగా మలిచారు.హుడా ఆమోదం పొందిన 126 నెంబర్ ప్లాట్ (400 గజాలు) కొనుగోలు చేసిన భాను కన్స్ట్రక్షన్స్ యజమానులు దానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమి వైపు విస్తరించారు. మొత్తం 873 గజాల స్థలానికి అమీన్పూర్ మున్సిపాలిటీ నుండి బిల్డింగ్ పర్మిట్ తెచ్చుకున్నారు.నకిలీ ఎల్ఆర్ఎస్ నకిలీ డీడీ కేటుగాళ్లు 2014లో ఎల్ఆర్ఎస్ మంజూరైనట్టు నకిలీ పత్రాలు తయారు చేశారు.ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించినట్టు నకిలీ డిమాండ్ డ్రాఫ్ట్ సృష్టించారు.ఆ పత్రాలతో మున్సిపాలిటీ నుంచి బిల్డింగ్ అనుమతులు తెచ్చుకుని ఐదంతస్తుల భవనం నిర్మించారు. హెచ్ఎండిఏ ఫిర్యాదు హైడ్రా యాక్షన్ ప్రభుత్వ భూమి ఆక్రమణపై హెచ్ఎండిఏ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. విచారణలో సర్వే నంబర్ 101లో 473 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారని తేలింది. దీని ఆధారంగా అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌లో భాను కన్స్ట్రక్షన్స్ యజమాని ఎల్లారెడ్డి తదితరులపై కేసు నమోదు చేశారు.భారీ యంత్రాలతో కూల్చివేత శనివారం ఉదయం హైడ్రా అధికారులు బుల్డోజర్లు, ఎక్స్కవేటర్లు తీసుకువచ్చి భవనం కూల్చివేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడంతో అక్కడికి పెద్ద సంఖ్యలో స్థానికులు చేరుకున్నారు. అక్రమ నిర్మాణం నేలమట్టం చేయడంతో పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల హెచ్చరిక : హైడ్రా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలు ఏవీ సహించం.నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవు” అన్నారు. ఈ ఘటనలో నకిలీ పత్రాల తయారీలో ఎవరి ప్రమేయం ఉందో తెలుసుకునేందుకు విచారణ కొనసాగుతోంది. మున్సిపాలిటీ అధికారుల సడలింపుతో ఈ భవనం నిర్మించారా అనే అంశంపై కూడా దర్యాప్తు చేస్తున్నారు.

# మెంతా తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతన్ననికి ఎకరాకు 50 వేల నష్టపరిహారం ఇవ్వాలి




**సామాన్యుడి అస్త్రం జనగామ :** సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ గత వారం రోజులుగా తెలంగాణలో ఏడతెరపు లేకుండా కురిసిన మెంత తుపాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతాంగానికి ఇండ్లు కోల్పోయిన పేదలకు నష్టపరిహారం పంటకు ఎకరానికి 50వేల నష్టపరిహారం మరియు తాత్కాలిక సహాయం కింద నీట మునిగిన ఇండ్ల పేదలకు తక్షణ సహాయం కింద 50వేల రూపాయల సహాయాన్ని అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రోజున సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగార రమేష్ అధ్యక్షతన సమావేశం జరగదు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జనగామ జిల్లా ఇన్చార్జి ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ గత వారంలో కురిసిన మెంత తుఫాన్ కి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల 47 వేల ఎకరాలలో పంట నష్టం జరిగింది రెండు లక్షల 57 వేల మంది రైతులకు నష్టం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురు వరదలలో కొట్టుకుపోయి మరణించారని 16500 ఇల్లు కూలిపోయాయి ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని పదివేల కోట్లకు పైగా నష్టం ప్రభుత్వానికి వచ్చిందని ఇది కేవలం ప్రాథమిక అంచనగానే ఉందని వారు అన్నారు. ఇంకా సమగ్రంగా సర్వే నిర్వహించి అలాగే ఆస్తి నష్టాన్ని కూడా మొత్తంగా మదింపు చేసి ప్రభుత్వం పేదలను రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనేక ప్రాంతాల్లో వరదాన్యం పూర్తిగా తడిసి మొలకలు వచ్చాయని అలాగే పత్తి కూడా తడిసిపోయి బూజు పట్టిన పరిస్థితి ఉందని తడిసిన ధాన్యాన్ని పత్తిని ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేయాలని వారు అన్నారు. వరదల నేపథ్యంలో పంట పొలాల్లోకి ఇసుక చేరి పంట పొలాల పైన ఉండటం వల్ల ఇబ్బందులు అవుతున్నాయని ఇసుకదిమ్మలను ప్రభుత్వమే తొలగించాలచే విధంగా ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించి ఇసుక వేదాన్ని తొలగించాలని వారు అన్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరి ఇంట్లో ఉన్న బట్టలు బియ్యం నిత్యసర వస్తువులు తడిచి ముద్దయి నష్టం జరిగిందని వారిని కూడా ప్రభుత్వం తక్షణ సహాయం కింద 50,000 అందించి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం చేయాలని వారు కోరారు. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలలో రోడ్లు తెగి రహదారులు తెగిపోయి వాహనదారులకు ఇబ్బందులు అవుతున్నాయని వెంటనే తెగిపోయిన రోడ్లను మరమ్మతులు చేసి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూతుఫాను వల్ల నష్టపోయిన పంటలను సర్వే చేయించి ఎకరానికి 50,000 నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా నవంబర్ 4వ తేదీన అన్ని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు సాంబరాజు యాదగిరి అహల్య బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ సుంచు విజేందర్ బెల్లంకొండ వెంకటేష్ భూక్య చందు నాయక్ కోడే పాక యాకయ్య బోడ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## మెంథా తూఫాన్ వళ్ళ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** నష్టపోయిన రేతులకు కనీసం ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలి ఎర్రబెల్లి దయాకర్ జనగామ లో ఇవ్వాళ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అలాగే పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని మొన్న తూఫాన్ కారణంగా నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు వినతిపత్ర ఇచ్చారు,ఈ సందర్బంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి అలాగే ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తూఫాన్ వళ్ళ రైతులు అత్యాధికంగా నష్టపోయారని అన్నారు, అలాగే కోసిన వరిధాన్యం కల్లాలకు వస్తే ప్రభుత్వం నిర్వాకం వళ్ళ సమయానికి కొనుగోలు చేయకపోవడం తో నీళ్ల పాలు అయి దాన్యం తడిసిపోయింది, తడిసిన దాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఉమ్మడి వరంగల్ నల్గొండ జిల్లాల్లో నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగితే ముఖ్య మంత్రి రారు, మంత్రులు, ఇంచార్జి మంత్రులు రారు అని అన్నారు, గతంలో పంటనష్టం జరిగినా ఇప్పటికీ రైతులకు పరిహారం ఇవ్వలేదని అన్నారు,మొక్క జొన్న రైతులు ఎంత పంట పండిస్తే అంత ప్రభుత్వం కొనాలని, జిల్లాల్లో పశువులు కుడా తూఫాన్ ప్రభావానికి చనిపోయాయ్, వెల్దండ లో 80 పశువు చనిపోయిన పరిస్థితి ఉందని, పంట నష్టం, జీవాలకు నష్టపరిహారం, రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు లేకపోతే వారం తరువాత జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తాం అని అన్నారు

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకై తేది 7నవంబర్ 2025 నాడు భారీ నిరసన దీక్ష



**సామాన్యుడి అస్త్రం జనగామ :** తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధనకై ఈనెల ఏడవ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద భారీ నిరసన దీక్ష చేపట్టడము గింది."టి.యస్.జి.ఆర్.ఇ.ఏ." రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు మన జనగామ జిల్లాలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి పెన్షనర్ల సమస్యలపై పోష్టరు ఆవిష్కరన కార్యక్రమం చేపట్టడము జరిగినది. డిమాండ్స్: 1)నగదురహిత ఆరోగ్య సేవలు, 2).2024 తర్వాత పదవి విరమణ పొందిన పెన్షనర్లకు బకాయాల చెల్లింపు 3). నూతన పీఆర్సీ మరియు డి.ఏ.బకాయిల చెల్లింపు మరియు 398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు కొరకు తెలిపే నిరసన కార్యక్రమాన్ని అన్ని మండలాలతో సహా పెన్షనర్స్ అందరూ ఎక్కువ సంఖ్యలో హాజరు అయి పై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడము జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.మహేందర్ రెడ్డి,హరిబాబు, మహబూబ్ రెడ్డి, జగదీశ్వర చారి,సిద్ధి మల్లయ్య, అబ్దుల్ జబ్బర్, రియాజుల్లా,లక్ష్మయ్య, కృష్ణమూర్తి, జ్ఞానేశ్వర్, విద్యాసాగర్, రామన్న, రాములు, నజీరుద్దీన్, రాజేందర్, కృష్ణమూర్తి, అఫ్జల్, అమోస్ , సిద్ధులు,వెంకట్ రాజయ్య తదితరులు పాల్గొని నిరసనకార్యక్రమంలో అదిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నెల్లుట్ల గ్రామంలో ప్రధాన రహదారి ఆర్టీసీ కాలనీ ఫ్లైఓవర్ ప్రమాదకరంగా మారిందని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** నెల్లుట్ల గ్రామంలో ప్రధాన రహదారి ఆర్టీసీ కాలనీ ఫ్లైఓవర్ ప్రమాదకరంగా మారిందని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్ ప్రమాదకరంగా మారిన ఫ్లైఓవర్ ఇటీవల ఫ్లైఓవర్ సమీపంలో ఆక్సిడెంట్ జరిగి మృతి పొందిన యువకుడు ఎన్నో యాక్సిడెంట్లు అవుతున్న కూడా కనీసం పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా అధికారులు కనీసం యూ టర్న్ ఏర్పాటు చేయకుండా అడ్డగోలుగా ఎవరిష్టం వాళ్ళు వాహనదారులు నడుపుతున్నారు ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు ప్రయాణికులు ఫ్లైఓవర్ పై ఉన్న వీధి దీపాలు వెలగకుండా ఉండడంతో ప్రయాణికులు తమ ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ ప్రయాణిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు కనువిప్పు కలిగి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేయండి జరిగింది ఈ కార్యక్రమంలో నెల్లుట్ల గ్రామ యువకులు నల్ల విల్సన్ కమలాకర్ లక్ష్మణ్ కర్ణ తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మ స్వర్ణకార కుటుంబానికి చెందిన నిరుపేద జ్యోతి వివాహానికి 65 వేల ఆర్థిక సహాయం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** దవిశ్వకర్మ స్వర్ణకార కుటుంబానికి చెందిన నిరుపేద జ్యోతి వివాహానికి 65 వేల ఆర్థిక సహాయం స్వర్ణకార సంఘం తరఫ అందజేస్తున్న నారోజు రామేశ్వరాచార్యులు జనగామ జిల్లా పాలకుర్తి సోమేశ్వరాలయం నందు యాచనావృత్తితో కుటుంబం పోషించుచున్న దివ్యాగులు మారోజు భీష్మాచారి కుమార్తె మారోజు జ్యోతి వివాహానికి హాజరై (స్వర్ణకళ న్యూస్ , నల్లగొండ జిల్లా, యాదాద్రి జిల్లా వాట్సాప్ (గ్రూపు ద్వారా) నేను సేకరించిన 21,960/- , రాష్ట్ర గౌరవ సలదారులై నారోజు రామేశ్వరాచారి జనగామ జిల్లా తరుపున సేకరించిన మొత్తం 69,657/- అమ్మాయి తల్లిదండ్రులకు అందజేసి నూతన దంపతులను ఆశీర్వదించనైనది. ఇందుకు సహకరించిన దాతలందరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు ఈ యొక్క కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మహేశ్వరం బ్రహ్మచారి సభ్యులు కొల్లోజు శ్రీనివాసాచారి జనగామ పట్టణ అధ్యక్షులు వలబోజు చక్రపాణి , ప్రధానకార్యదర్శి సరాబోజు ఆంజనేయులు మరియు స్థానిక పాలకుర్తి మండల సీనియర్ నాయకులు శ్రీపాద ఉప్పలాచారి , పెందోట వెంకటాచారి , అధ్యక్షులు ముత్తోజు రాజు , శ్రీపాద శ్రీరాములు , కొండపర్తి విష్ణు తదితరులు పాల్గంటున్నారు

## జనగామ పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఈరోజు పట్టణ అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక జనగాం చౌరస్తాలో సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీపై అణుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్తామని అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ రాకుండా బిజెపి పార్టీ ముందు ఉంటదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల నెరవేర్చకుండా బిజెపి పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇలాంటి పునరాలతో అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య బీజేవైఎం రాష్ట నాయకులు మహిపాల్ జిల్లా బీజేవైఎం నాయకులు నవీన్ జిల్లా నాయకులు రవిరాజా పట్టణ ప్రధాన కార్యదర్శులు పెద్దోజు జగదీష్ శివకృష్ణ మండల అధ్యక్షులు రాజు నాయక్ మద్దూరు మండలాధ్యక్షులు ఉదయ్ కుమార్ పట్టణ నాయకులు సురోజు హరి ప్రసాద్ చంద్రయ్య డాక్టర్ సింగ్ రాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## తాపేశ్వరం తుఫాన్ పరిహార సాయం పంపిణీ లో గోల్ మాల్

అర్హులకు మొండిచేయి అనర్హులకు సాయం



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** మొంథా తుఫాన్ సమయంలో తాటాకు ఇళ్లల్లో ఉండి ప్రభుత్వ పునరావాస కేంద్రాల్లో తలదాచుకునే వారికి ప్రభుత్వం అందిస్తున్న సాయం లో గోల్ మాల్ చోటు చేసుకుంది. మండపేట మండలం తాపేశ్వరం లాకులు వద్ద తాటాకు ఇళ్లల్లో ఉంటూ ప్రభుత్వం పునరవాసాలకు వెళ్ళిన వారికి ఇవ్వకుండా డాబా ఇళ్లలో ఉంటున్న వారికి తుఫాన్ సాయం అందించారు. దార్ల లక్ష్మీ, దార్ల మనోహరం వీరిద్దరూ ఒకే డాబా ఇంటిలో నివసిస్తున్నారు. ఇద్దరూ మామా కోడళ్ళు. కానీ వీరి ఇద్దరికి సాయం అందజేశారు. ఆ పక్కనే తాటాకు ఇంట్లో ఉండే కట్టుంగ దుర్గారావు పునరావాస కేంద్రానికి వెళ్ళినా అతనికి సాయం అందించలేదు. దీనిపై మండల తహసీల్దార్ స్పందించి తప్పుడు నివేదికలు అందించి అనర్హులకు సాయం అందించడంతో పాటు అర్హులకు అందకుండా చేసిన కారకులపై చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే మరిన్ని అవకతవకలు బయటపడే అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు.

# ముందస్తు జాగ్రత్తగా వహించక పోవడం తో 9 ప్రాణాలను బలి తీసుకున్న కూటమి ప్రభుత్వం

**రెయిలింగ్ కూలి 9 మంది భక్తులు మృతి**

**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం కాశీబుగ్గలో తీవ్ర విషాదం.**

**తొలి ఏకాదశి కావడంతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు..**

**అభం శుభం తెలియని భక్తుల మరణాలకు కారణం ఈ రోజు కూటమి ప్రభుత్వ విఫలం అవ్వడం వల్లనే**

**మరణించిన ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం వెంటనే కూటమి ప్రభుత్వం అందజేయాలి.**

**తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్**

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తొమ్మిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. కార్తీక మాసం తొలి ఏకాదశి కావడంతో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఈరోజు భక్తులు ఎక్కువ సంఖ్యలో రావటంతో సరైన భద్రతా ఏర్పాట్లు సౌకర్యాలు లేక రెయిలింగ్ కూలి 9 మంది చనిపోవడం మరికొంతమందికి తీవ్ర గాయాలు కావటం దురదృష్టకరం ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం. ఈ సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి.గతంలో ఇటువంటి సంఘటనలు కూటమి ప్రభుత్వంలో అనేక చోట్ల జరిగినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. తిరుపతిలో ఆరుగురు భక్తులు చనిపోగా సింహాచలంలో నలుగురు మహిళలు చనిపోయారు గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాజమండ్రిలో సుమారు 30 మంది చనిపోయారు, అనేక సంఘటనలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జరుగుతున్నప్పటికీ అలసత్వం వహించి ప్రజల నిండు ప్రాణాలు బలి తీసుకుంటున్నా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అదేవిధంగా గాయాల పాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో పాటుగా



ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అల్లూరి జిల్లాలో ఫార్మేటివ్ అసెస్మెంట్ -2 మార్కుల ఆన్‌లైన్ ఎంట్రీలపై దృష్టి

**2,950 పాఠశాలల్లో పరీక్షలు పూర్తయినా, అనేక మండలాల్లో ఇంకా ఎంట్రీలు నిలకడలోనే ౨ అధికారులు గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశం అల్లూరి జిల్లా డిస్ట్రిక్ట్ కామన్ బోర్డ్ సెక్రటరీ, కంబిడి,సువర్ణ రాజులి**

**సామాన్యుడు అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ పరిధిలోని అన్ని ప్రభుత్వ, మండల పరిషత్, మోడల్ మరియు ఉన్నత పాఠశాలల్లో %ఖీూ%-2 (ఫార్మేటివ్ అసెస్మెంట్-2) పరీక్షలు ఇటీవల పూర్తయ్యాయి. కానీ ఆ పరీక్షలకు సంబంధించి మార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియలో ఇంకా కొన్ని మండలాల్లో ఆలస్యం కొనసాగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా డిస్టిక్ కామన్ బోర్డు సెక్రటరీ, కంబిడి, సువర్ణ రాజు మండిపడ్డారు. విద్యార్థుల ఫలితాల సమయపాలన దృష్ట్యా ఈ పనిని వెంటనే పూర్తి చేయాలని డి సి బి, అల్లూరి జిల్లా కంబిడి, సువర్ణరాజు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం 22 మండలాల పరిధిలో దాదాపు 2,950 పాఠశాలలు ఉన్నాయని, వాటిలో అనేక పాఠశాలలు ఇప్పటికే మార్కుల ఎంట్రీలు పూర్తి చేశాయని, అయితే కొంత భాగం ఇంకా మిగిలి ఉండటంతో వాటిని గడువులోపు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. -2 మార్కులు విద్యార్థుల వార్షిక ప్రగతిలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, ఒక్క ఎంట్రీలో పొరపాటు జరిగినా విద్యార్థుల ఫలితాలపై ప్రభావం పడే అవకాశం ఉందని సువర్ణరాజు హెచ్చరించారు. మండల విద్యాశాఖ అధికారులు లు) మరియు ప్రధానోపాధ్యాయులు సమిష్టిగా వ్యవహరించి, ఆన్‌లైన్ పోర్టల్‌లో డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యాశాఖ సాంకేతిక బృందాలు కూడా అవసరమైన సాంకేతిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి పాఠశాల స్థాయిలో



ఉపాధ్యాయులు -2 మార్కులను సరిగ్గా నమోదు చేసి, ధృవీకరించాకే ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు. సువర్ణరాజు మాట్లాడుతూ, "జిల్లా స్థాయిలో మేము ప్రతి మండలం ప్రగతిని ప్రతిరోజు సమీక్షిస్తున్నాం. సమిష్టి బాధ్యతతో, పారదర్శకంగా ఎంట్రీలు పూర్తి చేస్తేనే విద్యార్థుల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం ఉంటుంది" అని అన్నారు. తక్షణం ప్రతినివేదికలు సిద్ధం చేసి, జిల్లా విద్యా కార్యాలయానికి అందించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు కూడా పాఠశాల వారీగా పురోగతి నివేదికలు సేకరించి, హెడ్మాస్టర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సమయపాలన నిబంధనలను పాటించకపోతే సంబంధిత పాఠశాలలపై వివరణ కోరనున్నారు. మొత్తం జిల్లాలో -2 మార్కుల ఎంట్రీలను ఒకే విధంగా, పారదర్శకంగా, తప్పులేనివిధంగా పూర్తి చేయడం ద్వారా విద్యార్థుల అకాడెమిక్ రికార్డులు ఖచ్చితంగా నిలిచేలా జిల్లాశాఖ కృషి చేస్తోందని కంబిడీ, సువర్ణ రాజు సూచనలదించారు.

# ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుమల శ్రీ పూజను మర్యాదపూర్వకంగా కలిసిన మేర యువ భారత్ అల్లూరి జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుడు మినుముల గోపాల్ పాత్రుడు

**సామాన్యుడి అస్త్రం పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా నియమితులైన తిరుమల శ్రీ పూజ ని "మేర యువ భారత్" అల్లూరి జిల్లా సెలెక్షన్ కమిటీ సభ్యుడు మినుముల గోపాల పాత్రుడు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల పాత్రుడు మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు "ఇంటి ఇంటికి స్వదేశీ ప్రతి ఒక్కరి జీవితంలో స్వదేశీ ఉత్పత్తులు" అనే లక్ష్య సాధనకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని సూచించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే కార్యక్రమాలను ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అలాగే నవంబర్ 15న జరగబోయే గిరిజనుల స్వతంత్ర సమరయోధుడు, గిరిజనుల దేవుడిగా భావించే భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఆ రోజున ప్రతి ప్రభుత్వ కార్యాలయం, కళాశాల, పాఠశాలలో బీర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించి, ఆయన త్యాగస్ఫూర్తి, సేవా భావాన్ని యువతకు పరిచయం చేసేలా కార్యక్రమాలు రూపకల్పన చేయాలని సూచించారు. తదుపరి, గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి ఐటీడీఏ తరఫున నిరంతర చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. గిరిజనుల విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి సాధించడానికి సుస్థిర కార్యక్రమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. దీనిపై స్పందించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుమల శ్రీ పూజ , "గిరిజన ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని, ఏవైనా అంశాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని" తెలిపారు. కలిసిన సందర్భంగా ఐటీడీఏ అధికారిణి అందించిన ఆతిథ్యానికి గోపాల పాత్రుడు ధన్యవాదాలు తెలిపారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమం, స్వదేశీ ఆవశ్యకత, సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలపై చర్చ సానుకూలంగా సాగింది.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈ రోజు హన్మకొండలోని పెద్దమ్మ గడ్డ డ్రీమ్ ల్యాండ్ గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ జనగామ పట్టణ యుత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్ దాక్షాయణి వివాహానికి హాజరై పుష్పగుచ్చం అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి

## మియాపూర్ లోని అక్రమ భవన నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా



**సామాన్యుడి అస్త్రం మియాపూర్ :** మియాపూర్ లోని సర్వే నంబర్ 100 లో అక్రమ నిర్మాణాలను హైడ్రా పెద్ద ఎత్తున పోలీస్ అధికారులతో కలిసి కూల్చి వేయడం జరిగింది. అమీన్పూర్ లోని సర్వేనెంబర్ 307, 308గా మార్చి ఈ నిర్మాణాన్ని చేపట్టారు. మియాపూర్ లోని సర్వేనెంబర్ 100,101లో గల భూమి పలు వివాదాల్లో ఉండడం వలన దీన్ని పలు రియల్ వ్యాపారాలు టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి చేజిక్కించుకునే సన్నాహాలు పలుమార్లు గతంలో కూడా జరిగాయి.మియాపూర్ లోని సర్వే నెంబరు 100 లోగల భూమి హెచ్ఎండిఏ పరిధిలోకి వస్తుంది. హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న ఈ భూమిలో కంచె వేసి ఉండగా దాన్ని తొలగించి ఒక ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించడం జరిగింది,ఈ భవనాన్ని గత ఆరు నెలలుగా నిర్మించడం జరిగింది. ఈ భవన నిర్మాణానికి గాను 400గజాల భూమి ఆక్రమణకు గురైంది అని హైడ్రా అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని గమనించిన స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేయగా చివరకు హైడ్రా అధికారులు స్పందించి ఈ భవనాన్ని ఈరోజు బాహుబలి క్రేన్ తో కూల్చి వేయడం జరిగింది.

## కన్వా శాంతి వనంలో ఉన్న నిషేధిత భూముల వివరాలు ఇవ్వండి

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**

**సమాచార హక్కు చట్టం ద్వారా నందిగామ తహసిల్దార్ కు వినతి**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నందిగామ మండల పరిధిలోని చేగురు గ్రామంలో ఉన్న నిషేధిత భూములకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు సమాచార హక్కు చట్టం ద్వారా నందిగామ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. నందిగామ మండలంలోని చేగురు గ్రామంలో ఏర్పాటైన కన్వా శాంతి వనంలో నిషేదిత భూములు ఉన్నాయనే అభియోగాలు ఉన్నాయని తన దరఖాస్తులో పేర్కొన్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ హయాంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు స్మశాన వాటికలు, గైరాన్ భూములు, సీలింగ్, భూధాన్, అసైన్డ్ భూములు ఉండేవన్నారు. అవి కాస్త ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపణల నేపద్యంలో చేగురు గ్రామంలోని చెరువులు, కుంటలు, వాగులు, అసైన్డ్, భూదాన్, ఇనాం దస్తు గర్ధా భూములు కన్వా శాంతి వనంలో ఉన్నట్లయితే సమాచార హక్కు చట్టం ద్వారా తెలియజేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఏకంగా కన్హ శాంతివనం వివరాలు అత్యంత ధైర్యంగా అడగడం పట్ల సంచలనం రేకెత్తిస్తుంది. అనునిత్యం దేశ రాష్ట్ర విదేశీ ప్రముఖులతో విరాజిల్లుతున్న శాంతివనం పై కన్నీటి చూడడానికి కూడా చాలామంది వెనకడుగు వేస్తారు కానీ మాజీ ఎమ్మెల్యే బక్కని గత కొంతకాలంగా కన్హ శాంతివనం తీరుపై అవకాశం ఉన్నప్పుడల్లా ప్రశ్నించడం గమనార్హం..

## పథకాలను రద్దుచేస్తామన్న రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్తారు

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**


**ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ గెలుపుకోసం ఎన్నికల ప్రచారం**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని పథకాలను రద్దు చేస్తాం అని ఎన్నికల సందర్భంగా జూబ్లీహిల్స్ లోని రోడ్ షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జూబ్లీహిల్స్ ప్రజలు గమనిస్తున్నారని ఓటు వేయకుంటే పథకాలను రద్ద చేస్తారా? ఇదేనా ఒక ముఖ్యమంత్రి ఇచ్చే సందేశం అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సందర్భంగా అన్నారు.సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు వేయకుంటే పథకాలను రద్దు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి సింద్ధంగా ఉన్నామని జూబ్లీహిల్స్ ప్రజలు తెలుపుతున్నారని అన్నారు.ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# దేవీపట్నం మండల టీడీపీ అనుబంధ సంఘాల తెలుగు యువత అధ్యక్షులు గా జొన్నల శ్రీనివాస్ కుమార్, సెక్రటరీ గా చింతల సబ్బారావు (దొరబాబు)

**సామాన్యుడి అస్త్రం దేవిపట్నం.** రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండల అనుబంధ సంఘాల తెలుగు యువత కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఓ ప్రకటనలో తెలియజేశారు.అధ్యక్షునిగా జొన్నల శ్రీనివాస్ కుమార్ నియమితులయ్యారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన కార్యదర్శిగా చింతల సుబ్బారావు ఉపాధ్యక్షులుగా కారం వంశీకృష్ణ,కామిశెట్టి శ్రీను కార్యనిర్వాహక కార్యదర్శులుగా మట్ట వెంకటేష్, ఎంక వెంకటేశ్వరరావు, కుంజం తాతజీ దొర, కార్యదర్శులుగా కీర్తి పీటర్ జాన్, చిక్కాల వీరబాబు, కుర్ల శ్రీనివాస్, సభ్యులుగా నేరం రమేష్, మైలవరపు విజయ్, వంగూరు బాబురావు, కొమ్మన శ్రీను. నియమించామని తెలియజేశారు.ఈ నియామకాల పట్ల నూతనంగా నియమితులైన సభ్యులందరూ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారికి, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి గారికి, నియోజవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి, దేవీపట్నం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు గారికి మండల నాయకులు అందరికి కూడా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి పార్టీకి మరియు మాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని మరియు పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకొని వెళ్తు అందరికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,కొండ్ల చిన్న కొండారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని),ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,కేశవరపు చంద్ర కుమార్(పండు),మాజీ తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంటు బీసీ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరరావు,అడబాల వీరభద్రరావు, మండల బీసీ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు,సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, పేరుగాని ఏసు,ఈత శివాజీ, కాసాని వెంకటేశ్వరరావు, మట్ట నరసింహామూర్తి(కాపు), కొత్తపల్లి సత్యనారాయణ, కారం పోచమ్మ, పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.










# పదేళ్ల విధ్వంస పాలనకు.. రెండేళ్ల వికాస పాలనకు మధ్య యుద్ధం

**నవీన్ యాదవ్‌ను గెలుపు ఖాయం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి భారీ ప్రచారం**

**జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రచారంలో షాద్ నగర్ మార్క్**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** పదేళ్ల విధ్వంస పాలనకు.. రెండేళ్ల వికాస పాలనకు మధ్య జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నిక అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీతో కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక నేతలు, షాద్ నగర్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున యూసుఫ్ గూడలోని మల్లికార్జున దేవాలయంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా 246 నుండి 251వరకు ఆరు భూతులలో వరుసగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలను ఆయా బస్తీలలో కలుసుకొని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి పూర్తి భరోసా కల్పించారు. గెలిస్తే ఏం జరుగుతుందో ఎంత అభివృద్ధి జరుగుతుందో కళ్ళకు కట్టినట్టు వారు వివరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. జూబ్లీహిల్స్ గెలుపు బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదే అని అన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలి కాబట్టే నవీన్ యాదవ్‌ను పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిందని వెల్లడించారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ప్రజల మధ్యనే ఉంటారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించే వ్యక్తి కావాలని నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు



కోరుకుంటున్నారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని విమర్శించారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 40 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పదేళ్ల పాలనలో ఎలా జరిగిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ మయంగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని వ్యాఖ్యలు చేశారు. యువతను మత్తుకు బానిస చేశారని ఆరోపించారు. నవీన్ యాదవ్‌ను గెలిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 85 శాతం బీద జనం ఉన్నారని.. కాంగ్రెస్ గెలిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కుల సర్వే నిర్వహించామన్నారు. బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని ప్రకటించిందని తెలిపారు. సర్వేల ఆధారంగా జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కృషితో 50 వేలకు పైగా మెజార్టీతో నవీన్ యాదవ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్‌ను గెలిపించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల విష ప్రచారం నమ్మవద్దని..

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్**

**కమలాపూర్ తహసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** మెంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ మెంథా తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ఈ వర్షాల వలన రైతులు కోసిన పంట ధాన్యం మరియు పత్తి పూర్తిగా దెబ్బతిందని తడిసిన ధాన్యం తాలుతేమా లేకుండా కొనుగోలు చేయాలని వరి పత్తి మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తడిసిన నల్ల వరీ ధాన్యాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని, పాడి మ్యాచర్ 17నుండి 25వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మాజీ జెడ్పీటీసీ వలిగే సాంబారావు, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, జెట్టి సారంగపాణి, చెరుపల్లి రతన్ నాసాని రాజు సముద్రాల మొగిలి ఆకినపల్లి రవీందర్ పెండ్యాల తిరుపతిరెడ్డి చేరాల రాంబాబు వెలగం రాజు గోల్కొండ శ్రీకాంత్ ఇనుదాల రవి బేతీ మల్లయ్య లకిడి కిష్టయ్య, సులుగురి శ్రీనివాస్, పాల్గొన్నారు




# జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ విజయం ఖాయం

**షాద్ నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు సయ్యద్ ఇబ్రహీం**

**క్లస్టర్ 2 ఇన్చార్జిగా షాద్ నగర్ నేత ఇబ్రహీం భాయ్**

**కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్న నేత**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాయమవుతుంది.. బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం అవుతుంది.. అని బీఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నేత సయ్యద్ ఇబ్రహీం అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో క్లస్టర్ 2 ఇన్చార్జిగా పనిచేస్తున్న ఆయన శనివారం జరిగిన కేటీఆర్ రోడ్ షోలో పాల్గొనడమే కాకుండా భారీ ఎత్తున నాయకులను, కార్యకర్తలను తీసుకువచ్చి కార్యక్రమానికి నిండుదనం తెచ్చారు. అంతేకాకుండా పార్టీ తరపున ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ రోడ్ షోకు జనం నుంచి భారీ స్పందన వచ్చిందని అన్నారు. రాజధాని పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ అడ్రస్ లేదని, జూబ్లీహిల్స్ లో కూడా మరోసారి బీఆర్ఎస్ విజయం ఖాయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ నిరుపేదల కోసం ఎన్నో అద్భుత పథకాలు తీసుకురావడమే కాకుండా, రాజధాని అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రజలు ఆయన వైపే ఉన్నారని స్పష్టం చేశారు. నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు..

# షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన

**డాక్టర్ పాపారావు అదనపు జిల్లా వైద్య అధికారి**

**డాక్టర్ వి .విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఈరోజు ఉదయము షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ.సి.టి.సి (ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) ను, క్షయ పరీక్ష ల్యాబ్ ను, జనరల్ ల్యాబ్ ను మరియు పి.పీ యూనిట్ ను , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఐ సి టి సి సెంటర్లో , జనరల్ పేషెంట్ల పరీక్ష రిజిస్టర్ ను మరియు గర్భవతులకు నిర్వహించే పరీక్ష యొక్క రిజిస్టర్ ను , పరిశీలించారు. క్షయ వ్యాధి ల్యాబ్ లో నిర్వహించే పరీక్షలను పరిశీలించి, క్షయ వ్యాధి సూపర్వైజర్ యొక్క రిజిస్టర్ ను పరిశీలించి , రిజిస్టర్లో అందరి పేషంట్ల యొక్క వివరాలను ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని హెచ్చరించారు. క్షయ వ్యాధి నీ పరిశీలించే ల్యాబ్ లోని రిజిస్టర్లను, ప్రతి వారము పరిశీలించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని జనరల్ ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించి సిబ్బందిని మెచ్చుకున్నారు. తదుపరి పి.పి యూనిట్ యొక్క సిబ్బందితో మాట్లాడుతూ, వారి యొక్క విధి నిర్వహణలో నిర్వహించే ప్రోగ్రామ్ యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు ఔట్రిచ్ ఏరియాలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, ఐ సి టి సి కౌన్సిలర్ శ్యాంసుందర్, క్షయ వ్యాధి సూపర్వైజర్లు షఫీ, రవికుమార్ , ల్యాబ్ టెక్నీషియన్ సలాం ఖాన్, మరియు పి.పి యూనిట్ సిబ్బంది స్టాఫ్ నర్స్ వినీత, రవి కుమార్ మరియు ఆశాలు ఈ కార్యక్రమంలో ఉన్నారు...

# స్వశక్తితో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన తప్పెట్ల సంధ్య

**అభినందించిన దళిత సంఘాల నాయకులు**




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** యుపిఎస్సి కాంబైన్డ్ జియో సైన్ లో ఆల్ ఇండియా లో 29 వ ర్యాంక్ సాధించిన దళిత విద్యార్థిని తప్పెట్ల సంధ్యను దళిత సంఘాల నాయకులు పొన్నాల కుమార్ ,తుమ్మ శ్రీనువాస్,దాసరి ఏగొండ స్వామి,చిప్పల యాదగిరి లు శనివారం నాడు జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి గ్రామంలో ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి మట్టిలో పుట్టిన చదువుల తల్లి సంధ్య ఆల్ ఇండియా ర్యాంక్ సాధించటం దళిత సమాజానికి గర్వకారణమన్నారు.తల్లి లక్ష్మీ,సత్యనారయణ పెద్ద కుతూరైన సంధ్యను కూలీ పనులు చేస్తూ వట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచలుగా ఎదుగుతూ ఫాండిశ్చేరి సెంట్రల్ యూనివర్సిటిలో చదివినంతరం ఓయూ యూనివర్సిటిలో పిహెచ్ డి మెదటి సంవత్సరం చదువుతూ యూనియన్ పబ్లిక్ సర్విస్ లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడం పట్ల తల్లి,తంద్రల కష్టాన్ని వమ్ముచేయకుండా సాధించినందుకు దళిత సంఘాల పక్షాన మనస్పూర్తిగా అభినందలు తెలిపారు. తపెట్ల సంధ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు ,సమీకరించు,పోరాడు నినాదాన్ని అక్షరాల పాటించనన్నారు.విద్యార్థులకు తల్లి,తంద్రులు ఎమి ఇవ్వకున్న చదువును ఇవ్వగలిగితే ఎదైన సాధించవచ్చునన్నారు.

# ఒక ఎకరానికి ?50,000 నష్టపరిహారం రైతులకు చెల్లించాలి

బైరెడ్డి రమణారెడ్డి

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** మొత్తా తుఫాన్ కారణంగా అకాల వర్షాలతో తీవ్ర నష్టాలను చవిచూసిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని 18 గ్రామాలలో వేల ఎకరాల వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయని తెలిపారు. ప్రతి రైతుకు ఒక ఎకరానికి ?50,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, తడిసిన ధాన్యాన్ని "తేమ" పేరుతో తిరస్కరించకుండా, తడిసిన నల్ల వడ్లను కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులను పంపి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని తక్షణం పరిశీలించాలని కూడా రమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త శ్రీనివాస్,



తడిగొప్పుల రమేష్, ఎండీ షఫీ, అంతం ఎల్లారెడ్డి, ఉప్పు దుర్గయ్య, జోడు సంపత్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్, పుట్ట శ్రీధర్, రేణుకుంట్ల కుమార్, కొత్తూరి రవీందర్, మర్రి చుక్కాల్ రెడ్డి, చిట్ల తిరుపతి, శ్రీధర్, కండె స్వామిదాస్, బుచ్చిరెడ్డి, మొత్కూరి మహేష్, రావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డును పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం

చినుకు పడితే చాలు రోడ్లన్నీ చెరువుల మయం

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రోజున మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సమీపంలో ఇల్లంతకుంట సిరిసేడు రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో, గుంతలమయం అయిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రమణారెడ్డి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను, ప్రజల ఇబ్బందులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు.

చినుకులు పడితే చాలు రోడ్లు చెరువులుగా మారిపోతున్నాయని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలకే పరిమితమైందని మండిపడ్డారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించి నీరు నిలవకుండా చూడాలని, రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. అధికారులు తక్షణమే స్పందించి ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, కొత్త శ్రీనివాస్, తడిగొప్పుల రమేష్, ఎండి షఫీ, అంతం ఎల్లారెడ్డి, ఉప్పు దుర్గయ్య, జోడు సంపత్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్, పుట్ట శ్రీధర్, రేణుకుంట్ల కుమార్, కొత్తూరి రవీందర్, మర్రి చుక్కాల్ రెడ్డి, చిట్ల తిరుపతి, శ్రీధర్, కండె స్వామిదాస్, బుచ్చిరెడ్డి, మొత్కూరి మహేష్, రావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి


,వొడితల ప్రణవ్.

– పాడి పంటలతో గ్రామంలో విరసిల్లాలి..


గ్రామ దేవతలుగా,కొలుచుకొనే భూలక్ష్మి,మహాలక్ష్మి, బొడ్రాయిని ప్రతిష్టించడం వల్లన గ్రామంలో ఎలాంటి ఆటంకాలు రావనేది మన నమ్మకం

కమలాపూర్, జోజునూరు, గ్రామ బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా,కమలాపూర్ మండల జోజునూరు గ్రామం లో, శ్రీ అభ్యయాజనేయస్వామి సాహిత గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవము భూలక్ష్మి,మహాలక్ష్మి,బొడ్రాయి,సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు,అనంతరం. గ్రామంలోని శ్రీ అభ్యయాజనేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని,గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా



సందడిగా ఉందని అన్నారు. శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, కమలాపూర్ మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి పాలైన రైతు కష్టం ప్రభుత్వం వెంటనే స్పందించి నష్ట పరిహారం అందించాలి

సింగరేణి మండలం సూర్య తండాలో నేలమట్టమైన పంటల పరిశీలన,

**సామాన్యుడు అస్త్రం వైరా :** వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రవతి సింగరేణి మండలం, సూర్య తండా గ్రామంలో పర్యటించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నేలమట్టం కావడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆమె పరామర్శించారు. చేతికొచ్చిన పంట కళ్లెదుటే నీటిపాలు కావడంతో కన్నీరుమున్నీరవుతున్న రైతుల గోడును ఆమె స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న వరి, పత్తి వంటి ఇతర పంట పొలాలను పరిశీలించి, రైతుల పరిస్థితిని చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా డా. బానోత్ చంద్రవతి మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు సర్వం కోల్పోయారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, కంటికి రెప్పలా కాపాడుకున్న పంట ఇలా నేలపాలు కావడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది, అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలకు, హామీలకు పరిమితం కాకుండా, నష్టపోయిన ప్రతి రైతుకు వెంటనే ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలి. రైతులు అధైర్యపడొద్దు, మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన పోరాడతాను, అని ఆమె రైతులకు భరోసా ఇచ్చారు.



## మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా గజ్వేల్ లో అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,ఉప్పల ప్రవీణ్, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సామ ప్రశాంతి,గజ్వేల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు శోభ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు కుమారుడు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిత్యం ప్రజలకు అండగా ఉంటూ ప్రజా నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మైనంపల్లి రోహిత్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాగరాజు నేత, నాయిని తిరుపతి, టిల్లు రెడ్డి,నాయకం శ్రీనివాస్, సయ్యద్ బాబా, రాజాగౌడ్ , షేర్ల భాస్కర్, కుండా రవి,,రాము , నవీన్, రాజు, తాళ్ల నవీన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం:

ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** జూబ్లీహిల్స్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి వ్యాఖ్యానించారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గురువారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.



కాంగ్రెస్ నేతలు మైనార్టీల ఓట్లు తమకే వస్తాయని భ్రమలో ఉన్నారని విమర్శించిన ఆయన, గత పది ఏళ్లలో కేసీఆర్ పాలనలో మైనార్టీలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు ఊతమిచ్చే పథకాలే అమలులోకి వచ్చాయని తెలిపారు. "కేసీఆర్ పది ఏళ్ల పాలన, కాంగ్రెస్ రెండేళ్ల పాలనను రాష్ట్ర ప్రజలు పోల్చి చూస్తున్నారు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలనే ఓటర్ల ఆకాంక్ష స్పష్టంగా ఉంది" అని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని 'తుస్సుమంది'గా అభివర్ణించిన యాదవ రెడ్డి, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కాంగ్రెస్ నెరవేర్చలేకపోయిందని తీవ్రంగా విమర్శించారు. మరోవైపు, బీజేపీ మతం పేరిట ప్రజలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. మేనార్టీ ఓట్లను ఆకర్షించేందుకే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, అది కేవలం మూడు రోజుల ముచ్చటగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు పేరిట కాంగ్రెస్ వ్యాపారం చేస్తోందని, హైడ్రా పేరు పెట్టి నగరవాసుల్లో భయం సృష్టించిన ఘటనను ప్రజలు మరచిపోలేదని గుర్తుచేశారు. "జరుగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని" యాదవ రెడ్డి స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు ని కలిసిన గజ్వేల్ బీ ఆర్ ఎస్ నాయకులు




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** మాజీ మంత్రి సిద్దిపేట ఏమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా ఈ విషయాన్ని తెలుసుకున్న గజ్వేల్ బీ ఆర్ ఎస్ నాయకులు కళ్యాణ్ కార్ నరసింగ రావు తోట అమరేందర్ రావు కలిముద్దీన్ మామిడి శంకర్ జమాల్పూర్ లక్ష్మణ్ జమాల్పూర్ శ్యామలాల్ ఈరోజు హైదరాబాద్ లోని కోకాపేట లో వారి నివాసం లో కలిసి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూరాలని కోరారు

## మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసి యువనేత

**సామాన్యుడి అస్త్రం వైరా:** ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువజన నేత భుక్యా వినోద్ కుమార్ మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ కీలకనేత తన్నీరు హరీష్ రావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారు మరణించిన విషయంపై హరీష్ రావు గారిని భుక్యా వినోద్ కుమార్ పరామర్శించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరించే యువ నాయకుడు భుక్యా వినోద్ కుమార్ తో మాకు మంచి సత్సంబంధాలు ఉన్నాయని, ఇటువంటి సమయంలో మా కుటుంబాన్ని కలిసినందుకు సంతోషం అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు భుక్యా సంజీవ్ నాయక్, ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భుక్యా ధర్మా నాయక్, షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, రాచబంటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.





# ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ..

## స్టన్నింగ్‌గా శర్వానంద్ బైకర్ గ్లింప్స్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి శర్వా 36. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి బైకర్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ.. ఇటీవలే టైటిల్ లుక్ కూడా విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మేకర్స్ బైకర్ గ్లింప్స్ షేర్ చేశారు. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ కట్ చేసిన గ్లింప్స్ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ మరోసారి మూవీ లవర్స్ కు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శర్వా 36లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తుండగా.. బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.





## ‘పెద్ది’లో జాన్వీ కపూర్ పాత్ర ఇలా

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్.. తెలుగులో చేస్తున్న రెండో సినిమా ‘పెద్ది’. రామ్ చరణ్ హీరోగా నటిస్తుండగా.. షూటింగ్ జోరుగా సాగుతోంది. ఈ నెలలో తొలి పాట రిలీజ్ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇప్పుడు ఎలాంటి ప్రకటన లేకుండా జాన్వీ కపూర్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో చిన్న హింట్ ఇచ్చారు. ‘దేవర’లో ఎన్టీఆర్ సరసన పల్లెటూరి అమ్మాయిలా చేసిన జాన్వీ కపూర్.. ‘పెద్ది’లోనూ దాదాపు అలాంటి రోల్ లోనే కనిపించనుంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్‌తో క్లారిటీ వచ్చేసింది. అచ్చియమ్మ అనేది జాన్వీ పాత్ర పేరు. చూస్తుంటే ఈమెది మైక్ సెట్టింగ్ నిర్వహించే పాత్రలా కనిపిస్తుంది. కొన్నిరోజులు ఆగితే ఈ విషయమై క్లారిటీ రావొచ్చు. ‘పెద్ది’ మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ హీరోహీరోయిన్లుగా కాగా.. ‘మీర్జాపూర్’ ఫేమ్ దివ్యేందు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తున్నారు. బుచ్చిబాబు దర్శకుడు. వచ్చే మార్చి 27న మూవీని థియేటర్లలోకి తీసుకొస్తామని ప్రకటించారు. కానీ షూటింగ్స్‌లో కాస్త ఆలస్యమవుతోందనే టాక్ వినిపిస్తుంది. మరి అనుకున్న తేదీకి వస్తారా లేదంటే వాయిదా పడొచ్చా అనేది తెలియాల్సి ఉంది.

# పునరాగమనంపై నజర్.. సెంచరీలతో రెచ్చిపోతున్న నాయర్..!

ఇంగ్లండ్ పర్యటనలో విఫలమైన కరుణ్ నాయర్ రంజీ ట్రోఫీలో సెంచరీలతో చెలరేగిపోతున్నాడు. తొలి మ్యాచ్‌లో గోవా జట్టుపై శతకం(174 నాటౌట్)తో రెచ్చిపోయిన నాయర్ ఇప్పుడు కేరళపైనా బ్యాట్ ఝులిపించాడు. మొదటి రోజున ఆరంభంలోనే కష్టాల్లో పడిన కర్నాటకను సెంచరీతో ఆదుకున్నాడీ సొగసరి బ్యాటర్. వరుసగా రెండో శతకంతో రెచ్చిపోయిన నాయర్ భారత టెస్టు జట్టులో మళ్లీ చోటు ఆశిస్తున్నాడు. తనలాంటి బ్యాటర్‌ను ఒక్క సిరీస్‌కే పరిమితం చేయడం తగదని సెలెక్టర్లను ప్రశ్నిస్తున్న అతడు.. తన రంజీ ఫామ్‌ను లెక్కలోకి తీసుకోవాలని కోరుతున్నాడు. క్రికెట్ నాకో అవకాశం ఇవ్వు అని సెలెక్టర్లను ఆకర్షించిన నాయర్ ఇంగ్లండ్ పర్యటనలో తేలిపోయాడు. ఒకేఒక అర్ధశతకం మినహా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు అతడు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 205 రన్స్ చేశాడంతే. దాంతో.. నాయర్‌పై వేటు వేశారు సెలెక్టర్లు. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు అతడి స్థానంలో సాయి సుదర్శన్‌కు అవకాశమిచ్చారు. కోచ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మద్దతు ఉండడంతో.. సుదర్శన్‌కు ఢోకా లేనట్టే. ఈ పరిస్థితుల్లో తానకు మరొక ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్న నాయర్ రంజీలో శతకాలతో పునరాగమనంపై ఆశలు పెట్టుకున్నాడు. త్వరలో జరుగబోయే దక్షిణాఫ్రికా సిరీస్‌కు తీసుకుంటారా? లేదా? అని సెలెక్టర్లకు సవాల్





విసురుతున్నాడీ డాషింగ్ బ్యాటర్.
13 పరుగులకే
గ్రూప్ బీలోని కర్నాటక టాస్ గెలిచి బ్యా టింగ్ ఎంచుకుంది.

శుభారంభంతో కేరళ బౌలర్లను ఒత్తిడికి గురిచేయాలనుకున్న ఓపెనర్ల వ్యూహం ఫలించలేదు. కేవీ అనీశ్(8), మయాంక్ అగర్వాల్(5)లు 13 పరుగులకే డగౌట్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన కరుణ్ నాయర్(142 నాటౌట్) క్రీజులో పాతుకుపోయాడు. ఆపద్బాంధవుడి పాత్ర పోషించిన అతడు క్రిష్ణన్ శ్రీజిత్(65), రవిచంద్రన్ స్మరన్(88 నాటౌట్)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. దాంతో.. మొదటి రోజు ఆట ముగిసే సరికి కర్నాటక 319-3తో పటిష్ట స్థితిలో నిలిచింది. వడోదరాలో వర్షం కారణంగా బెంగాల్, బరోడా జట్లమధ్య తొలిరోజు మ్యాచ్ సాధ్యం కాలేదు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యశస్వీ జైస్వాల్ హాఫ్ సెంచరీతో రాణించినా.. మిగతావారు చేతులెత్తేశారు. దాంతో.. ముంబై 254కే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ కోల్పోకుండా 10 రన్స్ చేసిన రాజస్థాన్ ఇంకా 244 పరుగులు వెనకబడి ఉంది. అభిషేక్ రెడ్డి(76), శ్రీకర్ భరత్(93)లు అర్ధ శతకాలు బాదడంతో ఆట ముగిసే సరికి 3 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది ఆంధ్ర.

## రేపే ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్.. ప్రదర్శన ఇవ్వనున్న సింగర్ సునిధి చౌహాన్..!

ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్ చివరి దశకు చేరుకుంది. భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఆదివారం టైటిల్ మ్యాచ్ జరుగనున్నది. తొలిసారిగా విజేతగా నిలువాలని రెండుజట్లు ఉత్సాహంతో ఉన్నాయి. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన మహిళ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు.. నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం సిద్ధమైంది. ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయని సునిధి చౌహాన్ అలరించనున్నది. తన పాటలతో ప్రేక్షకులతో పాటు క్రికెటర్లను సైతం సునిధిని అలరిస్తారని ఐసీసీ ప్రకటించింది. అదే సమయంలో స్టేడియం అద్భుతమైన లేజర్ షో అలరించనున్నది. 350 మందితో ప్రదర్శనతో పాటు డ్రోన్ ప్రదర్శన అలరించనున్నది. ఇదిలా ఉండగా రెండుదేశాల మధ్య జరిగిన 34 వన్డేలు జరగ్గా.. 20 విజయాలతో పైచేయి సాధించింది. ప్రపంచ కప్‌లో గట్టిపోటీ ఉండనున్నది. ఆరు వన్డే



ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో భారత్ మూడు విజయాలు సాధించింది. కానీ, దక్షిణాఫ్రికా గత మూడు మ్యాచ్‌ల్లో భారత్‌ను ఓడించింది. 2017 తర్వాత ఈ గ్లోబల్ ఈవెంట్‌లో భారత్ ఓడిపోని ఏకైక జట్టు దక్షిణాఫ్రికా. ప్రపంచ కప్ చరిత్రలో ఆస్ట్రేలియా (ఎనిమిది), న్యూజిలాండ్ (ఐదు) మాత్రమే ఇంతకు ముందు కంటే ఎక్కువ సార్లు వరుస మ్యాచుల్లో భారత్‌ను ఓడించాయి. కాబట్టి భారత జట్టు ఫైనల్‌లో దక్షిణాఫ్రికా చేతిలో వరుసగా మూడు సార్లు ఓడిపోయినందుకు ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.

స్పోర్ట్స్

# భారత్ ఆశలన్నీ రిషబ్ పంత్ పైనే..



బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గ్రౌండ్ వేదికగా సౌతాఫ్రికా-ఎ, భారత్-ఎ మధ్య జరుగుతున్న తొలి అనాధికారిక టెస్టు రసవత్తరంగా మారింది. 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు పోరాడుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-ఎ టీమ్ 4 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. చివరి రోజు ఆటలో భారత్ విజయానికి ఇంకా 156 పరుగులు కావాలి. క్రీజులో కెప్టెన్ రిషబ్ పంత్(64), ఆయూష్ బదోని(0) ఉన్నారు. మొదటి ఇన్నింగ్స్‌లో పంత్ నిరాశపరిచినప్పటికీ (17 పరుగులు).. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అద్భుతమైన నాక్ ఆడుతున్నాడు. భారత్ ఆశలన్నీ పంత్ పైనే ఉన్నాయి. పంత్‌తో పాటు బదోని కూడా రాణించాల్సిన అవసరముంది. వీరిద్దరూ ఔటైతే తర్వాత చెప్పుకోదగ్గ బ్యాటర్లు ఎవరూ లేరు. 30/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా-ఎ టీమ్.. అదనంగా 169 పరుగులు చేసి ఆలౌటైంది. ఆఫ్ స్పిన్నర్ తనుశ్ కొటియాన్ (%ఘుఅబంష్ర ఖశ్రీఋఖఅ%) మరోసారి నాలుగు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా.. అన్షుల్ కాంబోజ్ మూడు, గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు సాధించారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో లెసెగో సెనోక్వానే (37), జుబేర్ హంజా (37) రాణించారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.